# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in | ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం | తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 187 మంగళవారం 17- 03 - 2026 పేజీలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



**రిపోర్టర్లు కావలెను**

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



## ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


### అమరజీవి విగ్రహానికి నామకరణం

# స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్



**అమరావతి, మార్చి 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఒక చరిత్ర అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు అందరివాడని భావించి.. ప్రతి ఒక్కరూ ఈ విగ్రహావిష్కరణ కోసం కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి పూర్తయితే ఈ విగ్రహం మరింత అద్భుతంగా కనిపిస్తుందన్నారు. రాజధానిలోని శాఖమూరులో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం చేశామని చెప్పారు. అహింసా మార్గంలో ఆయన ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాముల త్యాగం ఈ తరం వాళ్లు తెలుసుకోవాలన్నారు. స్ఫూర్తికి మారు పేరు ఆర్యవైశ్య సంఘమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో పొట్టి శ్రీరాములు పనిచేశారని తెలిపారు. అలాగే అనేక సామాజిక ఉద్యమాల్లో ఆయన భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారని చెప్పారు.

ఇక రాజధాని అమరావతి నిర్మాణంలో ఎంతోమంది రైతుల త్యాగం ఉందన్నారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాల భూమి ఇచ్చారని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారీ ల్యాండ్ పూలింగ్‌కు సహకరించారని వివరించారు. రాజధాని లేని రాష్ట్రంలో వైసీపీ.. మూడు ముక్కలాట ఆడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని గత పాలకులు స్మశానం అని అవహేళన చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల

2లో

### ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం..

## ఒక రాష్ట్రం: మంత్రి లోకేశ్



**అమరావతి, మార్చి 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో 58 అడుగుల ఎత్తైన భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్వాల్గొని ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' అని మంత్రి సంబోధించారు. 'ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం. ఒక మనిషి మరణం ఒక రాష్ట్రం' అని అమరజీవి త్యాగాన్ని స్మరించుకున్నారు. 'అమరజీవి... చిరంజీవి' అని పేర్కొన్నారు. ఈ విగ్రహానికి 'ఏపీ ఆత్మగౌరవం స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్' అనే పేరు పెట్టాలని కోరినట్లు లోకేశ్ తెలిపారు.

యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను కలసి హామీ ఇచ్చానని.. 'అమరావతిలోనే పొట్టి శ్రీరాములు విగ్రహం పెడతామని చెప్పి.. చేసి చూపించాం' అని మంత్రి గుర్తుచేశారు. ఒక రోజు ఉపవాసం చేయాలంటే ఇబ్బంది పడతామని... కానీ తెలుగు ప్రజల కోసం, జాతి కోసం పొట్టి శ్రీరాములు దీక్ష చేశారన్నారు. ఈ చరిత్రను భావితరాలు గుర్తుపెట్టుకునే విధంగా ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేశామని వెల్లడించారు. అనుకున్న సమయానికి విగ్రహం సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. ఆర్యవైశ్య సోదరులను ఆదర్శంగా తీసుకోవాలని సీఎం క్యాబినెట్‌లో చెప్పానని లోకేశ్ పేర్కొన్నారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం అమరజీవి కృషి చేశారని తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే యువగళం పాదయాత్ర చేశానని చెప్పుకొచ్చారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం మొదటి అడుగు ఆయనే వేశారన్నారు. పొట్టి శ్రీరాములు పేరుతో ఒక కాయిన్ రిలీజ్ చేయాలని కోరానని.. కేంద్రంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.




## చీర కట్టుతో రేసులోకి..

**ఇంటర్‌నెట్ డెస్క్:** బిహార్‌కు చెందిన ఓ యువతి చీర కట్టుతో అబ్‌స్టాకిల్ రేసులో పాల్గొంది. చిరుతపులిలా పరుగులు తీస్తూ తన రేస్‌ను రికార్డ్ టైమ్‌లో పూర్తి చేసింది. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. బిహార్‌కు చెందిన నిషా మిశ్రా అనే యువతి తాజాగా అబ్‌స్టాకిల్ రేసులో పాల్గొంది. కేవలం రన్నింగ్ మాత్రమే కాకుండా క్లైంబింగ్, జంపింగ్, హ్యాంగింగ్ వంటి వాటిని ఎంతో సులభంగా చేసేసింది. అంతేకాదు.. ఐస్‌తో నిండిన నీటి కుంటలోకి కూడా దూకింది. రేస్ ప్రారంభం అయిన అతి కొద్ది నిమిషాల్లోనే గమ్యస్థానానికి చేరుకుంది. నిషా మిశ్రా తరచుగా చీరతో జిమ్ వర్కవుట్లు చేస్తూ ఉంటుంది. ఈ వర్కవుట్లకు సంబంధించిన వీడియోలను, ఫొటోలను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా 'నిషా ఆప్టిమిస్ట్'లో షేర్ చేస్తూ ఉంటుంది. ఆ వీడియోలు, ఫొటోలు కాస్తా వైరల్‌గా మారుతూ ఉంటాయి. అబ్‌స్టాకిల్ రేసులో పాల్గొన్న వీడియోను కూడా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. ఆ వీడియోపై స్పందిస్తున్న నెటిజన్లు.. 'చీరలో నడవడానికే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటిది అబ్‌స్టాకిల్ రేసులో పాల్గొన్నావంటే నువ్వు చాలా గ్రేట్'.. అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## ఇరాన్‌తో అలాంటి ఒప్పందం ఏదీ లేదు: మంత్రి జైశంకర్

**ఇంటర్నెట్ డెస్క్:** భారత్‌లో రిజిస్టర్ అయిన చమురు రవాణా నౌకల కోసం ఇరాన్‌తో ఎలాంటి సమగ్ర ఒప్పందం లేదని భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తెలిపారు. ఇటీవల జరిపిన చర్చలు ఫలప్రదం కావడంతో హోర్ముజ్ జలసంధి మీదుగా రెండు భారత ఆయిల్ ట్యాంకర్‌లను ఇరాన్ అనుమతించిందని చెప్పారు. అమెరికా, ఇజ్రాయెల్, వాటి మిత్ర దేశాల చమురు రవాణా నౌకలను హోర్ముజ్ మీదుగా ఇరాన్ అనుమతించట్లేదన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత్‌కు రావాల్సిన నౌకలు కూడా అక్కడ నిలిచిపోయాయి. దీంతో రంగంలోకి దిగిన మంత్రి జైశంకర్ ఇరాన్‌తో చర్చలు జరపడంతో రెండు భారతీయ నౌకలకు అనుమతి లభించింది. ఈ విషయంలో అసలేం జరిగిందో మంత్రి జైశంకర్ తాజాగా స్పందించారు. 'నేను ప్రస్తుతం వారితో చర్చలు జరుపుతున్నాను. నా ప్రయత్నాలు కొంత ఫలితాన్ని ఇచ్చాయి. కాబట్టి, సహజంగానే ఈ దిశగా మరిన్ని ప్రయత్నాలు ఉంటాయి' అని మంత్రి అన్నారు. భారత నౌకలను అనుమతించినందుకు



బదులుగా ఇరాన్ ప్రత్యేకంగా ఏమీ ఆశించలేదని తెలిపారు. 'ఇది ఇచ్చి పుచ్చుకునే అంశం కాదు. ఇరాన్, భారత్‌ల మధ్య దౌత్య సంబంధాలు ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితులపై ఇరు దేశాలు విచారం వ్యక్తం చేస్తున్నాయి' అని చెప్పారు.

2లో



## వైసీపీ నేతలకు త్యాగాల విలువ తెలియదు..

### మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం

**అమరావతి, మార్చి 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న విమర్శలు అత్యంత దుర్మార్గమని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. కేవలం దోపిడీలు, లూటీలకు అలవాటుపడిన వైసీపీ నేతలకు దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాల

2లో

### హోర్ముజ్ రక్షణ కోసం ట్రంప్ పిలుపు..

## చైనా కండిషన్ ఏంటంటే..



హోర్ముజ్ జలసంధిని రక్షించుకునేందుకు, ఇంధన రవాణాను క్రమబద్ధీకరించేందుకు ముందుకు రావాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన పిలుపునకు చైనా స్పందించింది. హోర్ముజ్ రక్షణ కోసం ముందుకు వస్తామని, అయితే ముందుగా పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని చైనా షరతు పెట్టింది. ఈ మేరకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ ఓ ప్రకటన విడుదల చేశారుపశ్చిమాసియాలో ఘర్షణల వల్ల అంతర్జాతీయ ఇంధన ప్రవాహం, ప్రాంతీయ శాంతి, స్థిరత్వం దెబ్బతింటున్నాయని లిన్ జియాన్ అన్నారు. ఉద్రిక్తతలు పెరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అమెరికాకు ఆయన సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న ఘర్షణలు ఆగితేనే ప్రాంతీయ స్థిరత్వం సాధ్యమవుతుందని అన్నారు. అందుకోసం అన్ని దేశాలు కలిసి ముందుకు

2లో





## సిలిండర్లు బ్లాక్‌మార్కెట్‌కు తరలకుండా చర్యలు: సీఎం చంద్రబాబు

**అమరావతి, మార్చి 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఎల్‌పీజీ నిల్వలు, బుకింగ్, సరఫరాపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో ఈరోజు(సోమవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ గ్యాస్ సరఫరా

2లో

## వైసీపీకి షాక్..

### పార్టీ రాష్ట్ర కార్యదర్శి అరెస్ట్..

**నెల్లూరు, మార్చి 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** నెల్లూరు జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, చిల్లకూరుకు చెందిన కీలక నేత కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. సత్యనారాయణ రెడ్డి ప్రయాణ సమాచారం అందుకున్న పోలీసులు, ఆయనను రేణిగుంట విమానాశ్రయం వద్ద అదుపులోకి తీసుకున్నారు. కలవకూరు సమీపంలోని స్వర్ణముఖి నది వద్ద గతంలో జరిగిన ఒక దాడి ఘటనకు సంబంధించి నమోదైన కేసులో ఈ అరెస్ట్ జరిగినట్లు తెలుస్తోంది. కలవకూరు సమీపంలోని స్వర్ణముఖి నది వద్ద గతంలో జరిగిన ఒక దాడి ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. నది పరివాహక ప్రాంతంలో జరిగిన ఘర్షణలు, భౌతిక దాడులకు

2లో

## అమరజీవి విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం: సీఎం

ఆయన భారీ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. 6 నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారని వివరించారు. రెండో దశ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ విగ్రహం కోసం 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ వినియోగించారని సీఎం చంద్రబాబు చెప్పారు.

గత ప్రభుత్వం పాలనతో బ్రాండ్ దెబ్బతిన్నదని.. తెలుగు జాతి ఇబ్బంది పడిందని గుర్తించి తాను, పవన్ కళ్యాణ్ ఇద్దరం కలసి నిలబడి.. బీజేపీతో కలిసి కూటమిగా జత కట్టామని వివరించారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అమరావతిని మూడు ఏళ్లలో ఒక స్థాయికి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో ఖర్చు ప్రభుత్వం డబ్బు కాదని.. ఇది ల్యాండ్ మానిటైజేషన్ ప్రాజెక్ట్ అని ఏపీ సీఎం వివరించారు.

అమరావతి వల్ల సంక్షేమం సక్రమంగా జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మొన్నటి వరకూ ఆర్య వైశ్యులు వ్యాపారాలు చేసుకోవాలన్నా భయపడుతూ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. రూ. 10 సంపాదిస్తే అందులో రూ.2 దానం చేసేది ఆర్య వైశ్య కులమని తెలిపారు. ఆర్య వైశ్యులను అనేక విధాలుగా పిలుస్తారని.. అందరిని అదే పేరుతో పిలచేలా త్వరలోనే జీవో జారీ చేస్తామని ప్రకటించారు. పొట్టి శ్రీరాములకు నిజమైన నివాళి ఇవ్వడమంటే.. ఏపీని నెంబర్ వన్‌గా నిలపడమేనని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి

తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సీలో తెలుగు ప్రజల ఇబ్బందులను ఆయన గుర్తించి.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు.


## ఇరాన్‌తో అలాంటి ఒప్పందం ఏదీ లేదు: మంత్రి జైశంకర్

ప్రస్తుతం ఇరాన్‌తో చర్చలు తొలి దశలోనే ఉన్నాయని మంత్రి జైశంకర్ తెలిపారు. భారత్ జెండాలు ఉన్న నౌకలు ఆ ప్రాంతంలో ఇంకా ఉన్నాయని చెప్పారు. కాబట్టి, ఇరు దేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని అన్నారు. అయితే, భారతీయ నౌకలకు అనుమతి కోసం ఇరాన్‌తో పూర్తిస్థాయి ఒప్పందం ఏదీ లేదని స్పష్టం చేశారు. మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలకు చర్చలే పరిష్కారమని కూడా మంత్రి స్పష్టం చేశారు. భారత్ అభిప్రాయం ఇదేనని అన్నారు. తార్కిక దృష్టితో అంతా కలసికట్టుగా శ్రమించి పరిష్కారం కనుగొనాలని సూచించారు.

## వైసీపీ నేతలకు త్యాగాల విలువ తెలియదు.. మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం

విలువ ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. సోమవారం అమరావతిలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనపై, ఆయన వ్యక్తిత్వంపై నిమ్మల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. 'ద్రోహం, ఎవరికీ సాయం చేయకూడదనే బుద్ధి జగన్ డీఎన్‌ఏలోనే ఉంది. సొంత తల్లి, చెల్లిని కూడా మోసం చేసిన చరిత్ర ఆయనది. గత ఐదేళ్ల పాలనలో జగన్ ప్రభుత్వం సుమారు రూ.14 లక్షల కోట్ల అప్పులుచేసి, ఏపీ ఆర్థిక వ్యవస్థను కుప్ప కూల్చింది. రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టి అడ్డగోలుగా అప్పులు చేసింది. ఆ నిధులు ఎక్కడికి వెళ్లాయో జగన్ సమాధానం చెప్పాలి. పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేస్తే.. జగన్ అధికారం కోసం ఆస్తులను, వ్యవస్థను దోచుకున్నారు. త్యాగధనుల విగ్రహాలపై విమర్శలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట. వైసీపీ హయాంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, ప్రజల సొమ్మును రక్షిస్తాం' అని అన్నారు.

## వామ్మో మొసలి భయం



క్రైం కౌంటర్ రెంటచింతల న్యూస్ రిపోర్టర్ బాలరాజు 16/03/2026 తాళ్లపల్లి టూ నాగార్జున సాగర్ సింగిల్ రోడ్ పశువేముల గ్రామం దగర్లో పెదకాలువ ఒడ్డున తిరుగుతున్న మొసలి జాగ్రత్త,నిన్న రాత్రి సాగర్ నుండి మాచర్ల కి కారు వొచ్చే క్రమంలో రోడ్డుకి అడ్డంగా పడుకున్న మొసలి,చాలాసేపు రోడ్ పైనే ఉండి తర్వాత మళ్ళీ పెద్ద కల్వలో కి వెళ్లిన వైనం,ఇంకా పెద్ద కాల్వ లో ఎన్ని మొసళ్ళు ఉన్నాయో తెలియదు,రాత్రి వెళ్ళ భయపడి పోతున్న ప్రయాణికులు, టూరిస్టు గాని తాళ్లపల్లి, పశువేముల, కొత్తూరు గ్రామస్తులు గాని ఈతకు వెళ్ళకండి, దగ్గర్లో ఉన్న పశువుల కాపర్లు జాగ్రత్త ఉండండి,

## సిలిండర్లు బ్లాక్‌మార్కెట్‌కు తరలకుండా చర్యలు: సీఎం చంద్రబాబు

కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం 17,209 టన్నుల ఎల్పీజీ స్టాక్ అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. 1,154 ఏజెన్సీల నుంచి గ్యాస్ సరఫరా అవుతోందని అధికారులు వెల్లడించారు. సిలిండర్లు బ్లాక్‌మార్కెట్‌కు తరలకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

సిలిండర్లు దుర్వినియోగం కాకుండా చూడాలి..

డెలివరీ సమయంలో సిలిండర్లు దుర్వినియోగం కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అన్న క్యాంటీన్ల కిచెన్లకు గ్యాస్ సరఫరాపై సీఎం ఆరా తీశారు. గ్యాస్ సిలిండర్లపై ప్రజల్లో గందరగోళం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. సిలిండర్ సరఫరా సమయాన్ని సాధారణ పరిస్థితికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఎల్పీజీ సరఫరా, నిల్వలు, బుకింగ్‌ను నిత్యం పర్యవేక్షించాలని నిర్దేశించారు. ఆస్పత్రులు, బడులు, ఆలయాలకు ఇబ్బంది రాకుండా చూడాలని పేర్కొన్నారు. ఎల్పీజీ వినియోగం తగ్గించుకునేలా హోటల్ సంఘాలతో మాట్లాడాలని తెలిపారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటకకు మరిన్ని కేటాయింపులు జరపనున్నట్లు వెల్లడించారు. పైప్‌లైన్, ఇండక్షన్ స్టవ్స్ అందుబాటులోకి తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం చంద్రబాబు సూచనలు చేశారు.

ఈస్ట్–వెస్ట్ కార్గో కారిడార్‌గా ఏపీ: సీఎం చంద్రబాబు

ఈస్ట్–వెస్ట్ కార్గో కారిడార్‌గా ఏపీ ఉండనుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. నూతన పోర్టుల్లో త్వరితగతిన ఆపరేషన్లు జరుగుతున్నాయని తెలిపారు. రెండోదశ ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం వేగవంతం జరుగుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

నేనెప్పుడూ మైనార్టీల పక్షాన ఉంటా: సీఎం చంద్రబాబు

విజయవాడలో ఏపీ ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇచ్చింది. ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. తానెప్పుడూ మైనార్టీల పక్షాన ఉంటానని భరోసా కల్పించారు. మైనార్టీల మనోభావాలను తమ ప్రభుత్వం గౌరవిస్తోందని చెప్పుకొచ్చారు. ఇమామ్, మౌజమ్‌ల బకాయిల నిధులు ఈరోజు రాత్రిలోపు విడుదల చేస్తామని ప్రకటించారు. అన్ని నియోజకవర్గాల్లో ఇఫ్తార్ విందు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 21 నెలల్లో మైనార్టీలకు సంక్షేమ కార్యక్రమాలను అందించామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## హోర్ముజ్ రక్షణ కోసం ట్రంప్ పిలుపు.. చైనా కండిషన్ ఏంటంటే..

రావాలని సూచించారు. మార్చి నెల చివర్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో పర్యటించాల్సి ఉంది ప్రస్తుతం ట్రంప్ బీజింగ్ పర్యటన గురించి అమెరికాతో చర్చలు జరుగుతున్నాయని లిన్ జియాన్ అన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు మెరుగుపరుచుకోవడంలో ట్రంప్ పర్యటన కీలకం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చైనా పర్యటన గురించి ట్రంప్ తాజాగా మాట్లాడుతూ.. హోర్ముజ్ జలసంధి రక్షణ విషయంలో చైనా సమాధానాన్ని బట్టి తన పర్యటన షెడ్యూల్ ప్రకారం ఉంటుందా.. వాయిదా పడుతుందా అనే విషయంలో నిర్ణయం తీసుకుంటానన్నారు.

## వైసీపీకి షాక్.. పార్టీ రాష్ట్ర కార్యదర్శి అరెస్ట్..

సంబంధించి నమోదైన కేసులో సత్యనారాయణ రెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇదే కేసులో పెళ్లకూరు మండల ఎంపీపీ శేఖర్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నెల్లూరు జిల్లాలో బలమైన పట్టున్న కామిరెడ్డి అరెస్ట్ తో స్థానిక వైసీపీ శ్రేణుల్లో ఆందోళన మొదలైంది.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, ఆర్యవైశ్య ఆధ్వర్యంలో అంబలి కేంద్రాన్ని ప్రారంభోత్సవం.




క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి :– ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కల్వకుర్తి ప్రయాణికుల ప్రాంగణం వద్ద అంబలి కేంద్రము, చలివేంద్రము ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సోమవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి మున్సిపల్ పట్టణ కేంద్రము ప్రయాణికుల ప్రాంగణం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ.. ఈ వేసవికాలంలో దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు వారి దాహార్తిని తీర్చడం కోసం అంబలి కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు ఫోటోకు పూలమాల లేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాపిశెట్టి రాము, గంప వెంకటేష్, గంధం ప్రసాద్, దాచేపల్లి శ్రీనివాసులు, సూర్యప్రకాష్ రావు, భావండ్ల మధు, మనోహర్ రెడ్డి దారమోని గణేష్, పూరి రమేష్ ,సుశీల, ఈశ్వరయ్య ,వెంకటయ్య,వెంకటేష్, పోల నరేష్, శివ, దాచేపల్లి తిరుపతయ్య, దాచేపల్లి మనోహర్, బాదం గణేష్, నరసింహ , గంప శ్రీనివాసులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కల్వకుర్తి మున్సిపల్ కౌన్సిలర్రు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి పట్టణం తాలూకా సెంటర్ నందు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణార్పణ చేసిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు గారు ఆ అమరజీవి125వ జయంతి నాడు ఆయన త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు

తెలుగు ప్రజల ఆత్మగౌరవం, ప్రత్యేక గుర్తింపు కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు గారు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన అపూర్వ త్యాగాన్ని ప్రజలందరు స్మరించుకోవాలి.

భారతదేశ ప్రజాస్వామ్య మరియు భాషాప్రయుక్త రాష్ట్రాల చరిత్రలో 'ఆంధ్ర రాష్ట్ర' ఆవిర్భావం అనేది ఎప్పటికీ చెరిగిపోని ఒక చారిత్రక మైలురాయి.

తెలుగువారి ఐక్యత, ఆత్మగౌరవం మరియు మన ఘనమైన సాంస్కృతిక గుర్తింపును కాపాడుకోవాల్సిన ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికీ గుర్తుంచుకోవాలి.

అమరజీవి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని.. జాతి ఐక్యత, రాష్ట్ర అభివృద్ధి మరియు నిస్వార్థ ప్రజాసేవ ద్వారా ఆ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి తరంపైనే వుంది

ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మున్సిపల్ కౌన్సిల్ చివరి సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు



సత్తెనపల్లి నియోజకవర్గం పార్టీలకు అతీతంగా అందరూ సహకరించారన్న సత్తెనపల్లి శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణగారు .పట్టణ అభివృద్ధికి ఇప్పటిదాకా కౌన్సిల్ కు సహకరించిన అన్ని పార్టీల కౌన్సిలర్స్.

ప్రతి కౌన్సిలర్ కు పేరుపేరున దన్యవాదాలు తెల్పిన శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మినారాయణ గారు .రాబోయే రోజుల్లో సత్తెనపల్లిని మరింత అభివృద్ధిలో నిలుపుకుందాం అన్న శాసన సభ్యులు కన్నా గారు .అనంతరం చివరి సమావేశం సందర్భంగా ఎక్స్ అఫీషియో సభ్యుడి హోదాలో శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు పాల్గొన్నారు. అజండాను ఆమోదించిన కౌన్సిల్.మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్స్ అందరిని, కో ఆప్షన్ సభ్యులను ప్రతి ఒక్కరిని దుశాలువతో ఘనంగా సన్మానించిన శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు . ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## మాజీ మంత్రి వివేకా హత్య కేసులో సీబీఐ కోర్టు కీలక ఆదేశం



3లో

క్రైమ్ కౌంటర్ గుంటూరు

## పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : రాజధాని అమరావతి లో సోమవారం శాఖమూరు పార్కులో ఏర్పాటు చేసిన 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ , తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, నేతలు పాల్గొన్నారు.

## ఎస్ పేట సీ.సీ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే జూలకంటి



క్రైం కౌంటర్ కారంపూడి మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామంలో అతి పొడవైన, భారీ వ్యయంతో నిర్మిస్తున్న ఎస్ పేట సి.సి రోడ్డును సోమవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పరిశీలించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో రూ. కోటి, 10 లక్షలతో నిర్మిస్తున్న ఈ రోడ్డును ఎమ్మెల్యే జూలకంటి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపాలు తలెత్తకుండా ఎంతో కచ్చితత్వంతో నిర్మించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒప్పిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసించి, 10వ తరగతిలో రాష్ట్రంలోని ప్రథమ స్థానం మార్కులు సాధించిన విద్యార్థిని పావని చంద్రిక కోరిక మేరకు మంత్రి లోకేష్ ప్రత్యేక నిధులు కేటాయించి, ఈ రోడ్డును నిర్మిస్తున్నారని ఆయన చెప్పారు. గ్రామంలో ఈ రోడ్డు నిర్మాణంతో మూడు దశాబ్దాల ప్రజల ఆకాంక్షను కూటమి ప్రభుత్వం నెరవేర్చినట్లయిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హైదరాబాద్, మార్చి 16: ఇవాళ సీబీఐ ప్రత్యేక కోర్టులో మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుపై విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను నిందితులకు అందజేశామని సీబీఐ అధికారులు కోర్టుకు తెలిపారు. ఇదే సమయంలో నిందితుల తరఫు లాయర్లకు కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. సీబీఐ నుంచి కేసు వివరాలు అందినట్లు అఫిడవిట్ ఫైల్ చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ నెల 19వ తేదీ లోపు అఫిడవిట్‌ను సమర్పించాలని స్పష్టం చేసింది. కేసులో తదుపరి న్యాయ ప్రక్రియలు కొనసాగేందుకు అవసరమైన పత్రాలను సమయానికి దాఖలు చేయాలని కూడా కోర్టు సూచించింది. నిందితుల నుంచి అఫిడవిట్లు వచ్చిన అనంతరం తదుపరి దశలో విచారణ కొనసాగిస్తామని పేర్కొంది. తదుపరి విచారణను బుధవారానికి సీబీఐ కోర్టు వాయిదా వేసింది. దీంతో వివేకా హత్య కేసు విచారణలో మరిన్ని పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు వివేక హత్య కేసుపై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పలు వ్యాఖ్యలు చేశారు. 'వివేకా కేసులో సునీత పోరాటం న్యాయం కోసమేనా?. ఆమె ప్రతిసారి కోర్టుకు వెళ్తూ దర్యాప్తును అడ్డుకుంటున్నారు. మేము నిర్దోషులం అని నిరూపించుకుంటాం. సీబీఐ, కోర్టును విమర్శించేలా సునీత మాట్లాడారు. గుండెపోటు స్టోరీ పుట్టించిందే సునీతా రెడ్డి. వివేకా వేరే సంబంధాల గురించి దస్తగిరి చెప్పినా... ఆ కోణంలో దర్యాప్తు చేయడం లేదు' అని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నాడు.

## పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటు రాజధాని కే గర్వకారణం రమేష్



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : రాజధాని లో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పెదకూరపాడు మండల మాజీ అధ్యక్షులు, అర్తిమల్ల రమేష్ సోమవారం అన్నారు . విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకొని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశానుసారం ఆయన పెదకూరపాడు నియోజకవర్గ నాయకులతో కలిసి రాజధానికి హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం త్యాగమూర్తులను గౌరవించడం అభినందనీయమని తెలిపారు. ఆయన వెంట తెలుగు యువత అధ్యక్షులు మక్కిన సాగరు, రైతు సంఘం నాయకులు భాష్యం ఆంజనేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పిన క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం : సోమవారం నుండి మొదలైన 10వ తరగతి ఫైనల్ పరీక్షలు. విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పిన క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు. నియోజకవర్గ హెడ్ క్వార్టర్ లో ఇటీవల పెదకూరపాడు హైస్కూల్లో పిల్లలకు విద్యాసామాగ్రి పెన్నులను పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సౌమిత్ చౌదరి అందజేశారు.

## ముస్లింల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది..!



క్రైం కౌంటర్ కారంపూడి ముస్లింల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని వినుకొండ రోడ్డులో ఉన్న మర్కజ్ మసీద్ నందు పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఆయన అందజేశారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఆయన స్వయంగా ఆహార పదార్థాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అన్నదానం.



క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –పల్నాడు జిల్లా నరసరావుపేటలో రంజాన్ మాసం సందర్భంగా భారతీయ జనతా పార్టీ పల్నాడు జిల్లా మైనార్టీ మోర్చా నాయకులు అమ్మ జిలాని ఆధ్వర్యంలో దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి అతిథులుగా కాపు సంఘం నేత శీతాలపు.వాసు ప్రముఖ న్యాయవాది దళిత నాయకులు గోదా రమేష్ కుమార్, మరియు మైనార్టీ నాయకులు షేక్ వలి మేస్త్రి,షేక్ ధరియావలి, షేక్ జానీ భాష,షేక్ సుభాని, ఎస్.మధుమోహన్, పి.పవన్ కుమార్ మొదలగువారు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కుటమి ప్రభుత్వం రైతున మీ కోసం



అల్లూరి జిల్లా క్రైమ్ కౌంటర్ ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ కుటమి ప్రభుత్వం రైతున మీ కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు ఈరోజు నుండి కార్యక్రమం భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ చౌడుపల్లి గ్రామం లో ముఖ్య అతిథిగా పాడేరు ఏఎంసి చైర్ పర్సన్ మరియు రాష్ట్ర ఏఎంసి ఉపాధ్యక్షురాలు మచ్చల మంగతల్లి గారు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రైతులకు కోపం ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఇచ్చిన సంక్షేమ పథకాలు దోసా తప్పకుండా మూడు గపాలుగా రైతులకు అండగా ఉండడమే కాకుండా రైతుకు కావలసిన పనిముట్లు వెయ్యడానికి సిద్ధంగా ఉందని తెలిపారు రైతులకు మీ మీ స్వచ్ఛవాలయంలో రైతుకు కావలసిన పనిముట్లను ఆన్లైన్ చేసుకోవడం వలన వ్యవసాయ పనిముట్లు ఇవ్వగలరని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమంలో చింతపల్లి ఏఎంసి చైర్మన్ కిలో ఊర్మిళ కూటమి నాయకులు కార్యకర్తలు రైతు సోదరులు తదితరులు పాల్గొనడం జరిగింది

## ఇంటింటికి కరపత్రాలు పంచిన వడ్లమూడి అప్పారావు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో సంవత్సరం మొత్తం మూడు దఫాలుగా 20 వేల రూపాయల రైతు ఖాతాలో వేసిన సందర్భంగా రైతులందరిని కలిసి వారి సమస్యలను తెలుసుకొని వ్యవసాయం లాభసాటిగా ఉండే విధంగా సూచనలు ఇస్తూ అన్నదాత సుఖీభవ పథకం ఇంకా రాని వారిని నోట్ చేసుకుంటూ వెంటనే వారికి పథకం వర్తించే ల చూస్తామని హామీ ఇస్తూ ఇంటింటికి తిరిగి సోమవారం కరపత్రాలు పంచారు పెదకూరపాడు మండల డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మరియు అగ్రికల్చర్ కృష్ణయ్య.

## ఏటుకూరి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో రాజధానికి భారీగా తరలి వెళ్లిన కూటమి నాయకులు






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం నుండి శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతి లోని శాఖమూరు గ్రామం వద్ద 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉ పముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా జరిగే విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి పెదకూరపాడు మండలం నుండి భారీగా తరలి వెళ్లిన నాయకులు కార్యకర్తలు.

## 75 తాళ్లూరు పీఎం శ్రీ హైస్కూల్లో అమరజీవికి ఘన నివాళి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75త్యాళ్ళూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా జరిపి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవియైన మహాపురుషుడని, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడని, సత్యము,అహింస,హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడని,ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలని ఆయన సాగించిన మహత్తర పోరాటం మరువ లేనిదని,ఆయన ప్రాణత్యాగం ఒక్క తెలుగు జాతికే కాకుండా దేశంలో అనేక జాతులకు విముక్తి కల్పించిందని,దేశ రాజకీయ ముఖచిత్రం మార్చిందని,తెలుగువారి ప్రతిష్ట కోసం ప్రాణత్యాగం చేసి అమరుడైన పొట్టి శ్రీరాములు కీర్తి ఆచంద్రతారార్కం నిలుస్తుందనడంలో సందేహం లేదని వక్తలు ఆయన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. దీనిలో హెచ్.ఎం ఎ.శ్రీనివాస రెడ్డి,పీసి చైర్మన్ జీవీ.హనుమంతరావు,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు హుస్సేను,రాజ్యలక్ష్మి ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వేగంగా,చట్టబద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం - ఎస్పీ బి.కృష్ణారావు.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట** –సోమవారం పల్నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా ఎస్ పి. ఎస్పీ.బి.కృష్ణారావు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సోమవారం బాధితుల నుండి ఆర్థిక సమస్యలు,కుటుంబ సమస్యలు,పలు మోసాలకు సంబంధించిన సమస్యలు,బెదిరింపులు, ఆక్రమణలు వంటి పలు అంశాలకు సంబంధించిన 88 ఫిర్యాదులు అందాయి. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వాటిని త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

మహిళలు,వృద్ధులకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం పట్ల ప్రత్యేక దృష్టి సారించి,క్షేత్రస్థాయిలో విచారణ వేగవంతం చేసి,చట్ట ప్రకారం వారికి న్యాయం చేయాలని పోలీస్ అధికారులకు ఎస్పీ సూచించారు. నరసరావుపేట పెద్ద చెరువు కు చెందిన ఒక వ్యక్తి డిఎస్సి కొరకు సిద్ధమవుతుండగా ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ సిటీ, ఆర్టిసి వర్క్ షాప్ రోడ్డు భవానిపురంనకు చెందిన ఒక వ్యక్తి పరిచయమై ఫిర్యాదికి ఉద్యోగం ఇప్పిస్తానని ఐదు నెలల క్రితం ఫిర్యాది వద్ద నుండి ఫోన్ పే ద్వారా రెండు లక్షల రూపాయలు తీసుకొని అనంతరం అతను ఉద్యోగం ఇప్పించకుండా మోసంచేసాడని డబ్బులు ఇవ్వమని అడగగా దుర్భాషలాడుతూ దౌర్జన్యం చేశాడు అని చట్టరీత్యా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఫిర్యాదు అందింది. పిడుగురాళ్ల మండలం పెద్ద అగ్రహారం గ్రామంలో వాటర్ ప్లాంట్ నిర్వహిస్తూ అందుకు అవసరమైన ఖాళీ వాటర్ బాటిళ్ల ను నరసరావుపేట లోని ఒక పాలిమర్స్ నుండి కొనుగోలు చేస్తూ దానికి గాను 2022 నవంబర్ లో కొంత మొత్తంలో డబ్బులు అడ్వాన్స్ కింద చెల్లించి ఈ రెండున్నర సంవత్సర కాలంలో సదరు కంపెనీ నుండి రెగ్యులర్ గా ఖాళీ వాటర్ బాటిళ్లు కొంటూ ఉ ండగా గత కొంత కాలంగా ఆ కంపెనీ యజమాని సరైన క్వాలిటీ బాటిల్స్ పంపకుండా,సరైన సమయానికి స్టాక్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని అందుకొరకై వేరే కంపెనీ నుండి స్టాక్ తీసుకుంటూ తను చెల్లించిన అడ్వాన్స్ డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగినందుకు తీసుకున్న అడ్వాన్స్ డబ్బులు ఇవ్వకుండా తన మీదే దౌర్జన్యం చేస్తున్నాడని పిర్యాదు అందింది. నరసరావుపేట టౌన్ బరంపేట కు చెందిన ఫిర్యాది హోటల్ మేనేజ్మెంట్ లో డిగ్రీ పూర్తి చేసి గ్రీస్ లో ఉద్యోగం చేస్తూ వీసా కాల పరిమితి పొడిగింపు కొరకు మరియు వేరొక దేశం పంపుటకు గుంటూరు పట్టణానికి చెందిన వీసా కన్సల్టెన్సీ నడుపుతున్న వ్యక్తికి డబ్బులు ఇవ్వగా ఆ కన్సల్టెంట్ వారు విదేశాలకు పంపకుండా కాలయాపన చేస్తున్నారని డబ్బులు అడిగితే దౌర్జన్యం చేస్తూ బెదిరిస్తున్నారని ఫిర్యాదు అందింది. మాచర్ల పట్టణం మున్సిపల్ ఆఫీసులో పని చేసి రిటైర్డ్ అయి ఆ రిటైర్డ్ బెనిఫిట్స్ సుమారు 16,00,000/- రూపాయలు రాగా మాచర్ల పట్టణానికి చెందినటువంటి ఒక వ్యక్తి మాయమాటలు చెప్పి చెక్కు ద్వారా ఫిర్యాదు డబ్బులు అతని అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయించుకున్నట్లు, ఆ తదుపరి ఫిర్యాదు డబ్బులు ఇవ్వమని పలుమార్లు అడిగినను అదిగో,ఇదిగో అంటూ కాలయాపన చేస్తూ వస్తున్నాడని ప్రస్తుతం ఫిర్యాదు కుటుంబ పరిస్థితి,ఆర్థిక పరిస్థితి బాగాలేని కారణంగా డబ్బులు ఇవ్వమని బ్రతిమలాడుతున్నను సదరు వ్యక్తి ఫిర్యాదిని బెదిరింపులకు పాల్పడుతున్నాడని అతని ప్రవర్తనకు భయపడి ఫిర్యాదు కుమార్తె మరియు ఆమె భర్త ఆవ్యక్తి ఇంటికి వెళ్లి ఫిర్యాదుకి ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వమని అడగగా సదరు వ్యక్తి మరియు అతని కుమారుడు కలిసి కొట్టి మా ఇంటికి వచ్చి డబ్బులు అడిగే మాత్రపు వాడివా అంటూ దుర్భాషలాడి ఇష్టం వచ్చినట్లు కొట్టారని అతనిపై అతని కుమారునిపై మరియు అతని అనుచరులపై తగు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయవలసిందిగా పిర్యాదు అందింది. ఇలాంటి పిర్యాదులు మొత్తం 88అందాయి. సమస్యలపై అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలకు వాటిని రాసి పెట్టడం లో సిబ్బంది సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జె.వి.సంతోష్ పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేద్దాం: హోంమంత్రి అనిత

**అనకాపల్లి, మార్చి 16:** నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో హోం మంత్రి వంగలపూడి అనితపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు హోం మంత్రి. అనంతరం అనిత మాట్లాడుతూ.. మహానుభావుడు, త్యాగశీలి అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం, స్ఫూర్తి యావత్ తెలుగు జాతికి ఆదర్శమని తెలిపారు. 58 రోజుల కఠోర ఉపవాస దీక్ష అనంతరం పొట్టి శ్రీరాములు తుది శ్వాస విడిచారన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని హోంమంత్రి కొనియాడారు. పొట్టి శ్రీరాములు త్యాగానికి ప్రతీకగా ప్రజా రాజధాని అమరావతిలో అమరజీవి 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. ఆ మహనీయుని ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని హోంమంత్రి అనిత పిలుపునిచ్చారు.

## పొట్టి శ్రీరాములుకి నివాళులర్పించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త
డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి
ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలను తక్షణమే పరిష్కరించండి: పల్నాడుజిల్లా కలెక్టర్ కృతిక శుక్లా.






**క్రైమ్ కౌంటర్** –రెవెన్యూ సమస్యలతో పీజీఆర్ఎస్ కు అందుతున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవా రం పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో జిల్లాకు చెందిన రెవెన్యూ సమస్యలపై జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ ఫిర్యాదులపై అలసత్వం వహించిన అధికారులకు షోకాజు నోటీసులు జారీ చేయాలన్నారు. పి.జి ఆర్.ఎస్ ఫిర్యాదులను పరిష్కరించే అధికారుల పనితీరును ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ ఆధారంగా పరిశీలిస్తామన్నారు. రీ సర్వే చేస్తున్న గ్రామాల్లో సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సింహ, డిఆర్ఓ నారదముని, ల్యాండ్ సర్వే విభాగం అధిపతి భానుకీర్తి,డిపిఓ. వి. నాగేశ్వరనాయక్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఒలింపియాడ్‌లో కనిగిరి విద్యార్థుల ప్రతిభ



**కనిగిరి:** జాతీయ స్థాయిలో నిర్వహించిన ఒలింపియాడ్ రెండో స్థాయి ఫలితాల్లో ప్రకాశం జిల్లా కనిగిరి శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. మూడో తరగతి విద్యార్థిని పుట్టా భూమిక గ్రాండ్ ప్రైజ్‌గా ల్యాప్‌టాప్ సాధించగా, ఎస్కే అలీనా మొదటి బహుమతిగా ట్యాబ్, పీ వెంకట వంశీ రెండో బహుమతిగా ట్యాబ్ పొందారు. ఇతర విద్యార్థులు గోల్డ్ మెడల్స్, కన్సోలేషన్ మరియు ప్రత్యేక బహుమతులు సాధించారు. విజేతలకు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బహుమతులు అందజేశారు.

క్రైం కౌంటర్ ప్రకాశం
మంగళవారం 17 మార్చి 2026

## టీకాల కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి! డాక్టర్ వై. శ్రీకాంత్




క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్, మండలం లోని గాలికుంటు నివారణకు సోమవారం నుంచి ఏప్రిల్ మూడో తేదీ వరకు వరకు కోవూరు పశువైద్యశాల పరిధిలోని అన్ని గ్రామాలలో టీకాలను 8 వ విడత జాతీయ గాలికుంటు నివారణకు ఉచితంగా చేయడం జరుగుతుందని కోవూరు పశువైద్యశాల వై. శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంను కోవూరులో ప్రారంభించి గేదెలకు టీకాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పి .విజయ, వి. వేణు, లోకేష్, రాములు, శోభన్ బాబు ,రైతులు పాల్గొన్నారు.

## నిబంధనలను పాటించకపోతే చర్యలు! ఎన్ ఫోర్స్ మెంట్ డిటి విజయ్ భాస్కర్




క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, పట్టణంలోని పలు రెస్టారెంట్లు , హోటళ్ళ ను తనిఖీ చేసి సదరు రెస్టారెంట్లు హోటల్ లలో వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్లు గృహ సంబంధ సిలిండర్ల, వాణిజ్య సంబందించినదా అని పరిశీలించి, రెస్టారెంట్లలో గృహ సంబందించిన గ్యాస్ సిలిండర్ ను ఉపయోగించినయెడల చర్యలను తీసుకుంటామని ఎన్ ఫోర్స్మెంటు డిటి విజయ్ భాస్కర్ అన్నారు. ఎక్సప్లోసివ్ లైసెన్స్ లేకుండా 5 కు మించి వాణిజ్య గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉంచరాదని పేర్కొన్నారు, నిబంధనలు పాటించని రెస్టారెంట్ /హోటల్ యాజమాన్యం వారిపై నిత్యావసర సరుకుల చట్టం, 1955 లోని సెక్షన్ 6ఏ ప్రకారం చట్టపరమైన చర్యలను చేపడుతామని చెప్పారు.





క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా..మార్కాపురం రూరల్ జంగంగుంట్ల సమీపంలో తుఫాను ఢీకొన్న అరటిపండ్ల మినీ లారీ ముగ్గురు మృతి...10 మందికి గాయాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## పొట్టి శ్రీరాములుకు ఘననివాళి



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పెద్దబజారులో గల పొట్టిశ్రీరాములు విగ్రహానికి సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు సహా పలువురు పార్టీ నేతలు, ఆర్యవైశ్య సోదరులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలన్న సంకల్పంతో 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఎలాంటి పదవిలో లేకపోయినప్పటికీ, ప్రజల మేలుకోరి జీవితాన్ని ఫణంగా పెట్టారని అన్నారు. ఆయనను నేటి యువత స్ఫూర్తిగాతీసుకోవాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల టీడీపీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి వెంకట సుధీర్, డాక్టర్ మల్లికార్జున కాకుమాని ప్రవీణ్, మురారిశెట్టి శ్రీకాంత్, కోట కిషోర్, కోట నరసింహం, టిఎస్ శ్రీను, వేమూరి సుధాకర్, దేసు వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకటేశ్వర్లు, తట్టవర్తి శివ, కంకణాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కంద్రా మాల్యాద్రి, షేక్ రూబీ, గొంది నరసింగరావు, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు శ్రీనివాసరావు, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు, ముచ్చు వేణు, చుండూరి శ్రీను, మేడా మల్లికార్జున, గుమ్మా శివ, భవనాసి వెంకటేశ్వర్లు, మచ్చా మనోహర్, అన్ని వార్డుల అధ్యక్షులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు







క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా... తర్లుపాడు మండలం లో జగన్నాధపురం మండల ప్రజాపరిషత్ ప్రాధమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కశెట్టి జగన్ బాబు ఘనంగా నిర్వహించారు, తర్లుపాడు బస్టాండ్ లో గల పార్క్ లో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు పార్కులో ఆర్యవైశ్యసంఘంఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు జవ్వాజి విజయ భాస్కర రావు మాట్లాడుతూ, తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. అనంతరం గ్రామ పెద్దలు సూరెడ్డి సుబ్బారెడ్డి, ఈర్ల వెంకటయ్య, వెలుగు కాశీరావులతో కలిసి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారుప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి, తన ప్రాణాలను పణంగా పెట్టిన అమరజీవిఅనిస్మరించుకున్నారు. ఆయన త్యాగఫలితంగానే భాషాప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని వక్తలు తెలిపారు. నేటి యువత పొట్టి శ్రీరాములు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెన్నా రాజా రామ్ రెడ్డి, భవనం రామకృష్ణ రెడ్డి,గన్నేపల్లి బ్రాహ్మయ్య ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు దోగిపర్తి మల్లిఖార్జున, చినమన గొండ సుబ్రహ్మణ్యం, జవ్వాజి వెంకటేశ్వర్లు, నేరెళ్ల జనార్ధన్, చెక్క చెన్నయ్య, కశెట్టి రవి,కొప్పరపు రత్తమ్మ, సూరే సువర్ణ, పెరుమాళ్ళ కృష్ణ వేణి,చినమనగొండ కుమారి, జవ్వాజి వాని స్థానికులు చీకటి శివకాశి తదితరులు పాల్గొన్నారు

## టెన్త్ విద్యార్థులకు ఉచిత చల్లని మంచినీరు పంపిణీ!



క్రైమ్ కౌంటర్ న్యూస్..మార్కాపురం జిల్లా... సోమవారం నుండి ప్రారంభమైన, టెన్త్ పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు, కంభం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, ఉచితంగా, చల్లని మినరల్ వాటర్ ను పంపిణీ చేస్తున్నట్టు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు తన్నీరు బాల రంగారావు చెప్పారు. కంభం పట్టణంలోని ఐదు పరీక్షా కేంద్రాలకు, పరీక్షలు పూర్తయ్యేంతవరకు, మంచినీటిని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి తమతో పాటు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్, డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్, సర్వీస్ ప్రోగ్రామ్స్ చైర్మన్, మాజీ జడ్పీటీసీ సయ్యద్ జాకీర్ హుస్సేన్, క్లబ్ కార్యదర్శి, సిరిగిరి వెంకటరావు, కోశాధికారి, పేర్లి గుండయ్య, సభ్యులు, లాయర్ మొగల్ మహబూబ్ బేగ్, నరాల ఈశ్వర్ రెడ్డి ఆర్థికంగా సహకరిస్తున్నారని తెలియజేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన ఈ మంచినీటి పంపిణీ కార్యక్రమంలో, అర్ధవీడు మండల విద్యాశాఖ అధికారి ఎం. లక్ష్మీ నాయక్, కంభం బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి అమూల్య, ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు పాల్గొన్నారు....

## షాదీ ఖానా నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్,



క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా... మార్కాపురం పట్టణంలో పెండింగ్ లోనున్న షాదీ ఖానా నిర్మాణాన్ని వెంటేనే పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ , కి వినతిపత్రం అందచెసిన వైసీపీ మైనార్టీ అధికారప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ కోరారు. అనేక సంవంత్సరాలుగా ఈ షాదీ ఖానా పెండింగ్ లోనుందని ఆయన తెలిపారు. 2024 లో అన్నా రాంబాబు తన సొంత నిధులతో ఈ షాదీ ఖానా నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు ప్రయత్నించారని, కానీ సగం పూర్తయ్యేసరికి ఎన్నికల కోడ్ రావడంతో నాడు ఆ నిర్మాణం ఆగిపోయిందన్నారు. ఇపుడు కొత్త ప్రభుత్వం వచ్చినా షాదీ ఖానా నిర్మాణం మాత్రం ముందుకు కదలడం లేదన్నారు. మార్కాపురం పట్టణంలో మైనార్టీలు అధికంగా ఉన్నారని, షాదీ ఖానా నిర్మాణం పూర్తయితే వారికి ఇది ఎంతో కలిసివస్తుందని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని కూటమి సర్కార్ స్థానిక కలెక్టర్ , జోక్యం చేసుకొని ఈ షాదీ ఖానా నిర్మాణంను వెంటనే పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.....

## గ్యాస్ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు..



క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా... మార్కాపురంలో జేసీ పి. శ్రీనివాసులు హెచ్చరికజిల్లాలో సరిపడా గ్యాస్ సిలిండర్ల నిల్వలు.. ప్రజలు ఆందోళన చెందవద్దుగృహ వినియోగ గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు వాడితే కేసులు తప్పవు....

# బస్సు ప్రయాణంలో దొంగిలించిన 120 గ్రాముల బంగారం కేసును చాకచక్యంగా ఛేదించిన ప్రకాశం జిల్లా పోలీసులు



**క్రైమ్ కౌంటర్ న్యూస్...ప్రకాశం జిల్లా....** ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్, ఒంగోలు, నేరం జరిగిన తేదీ:02-09-2025 ఫ్ 21:45 ప్రతీం
నేరం జరిగిన స్థలం: వశిష్ట ఫ్యామిలీ రెస్టారెంట్,సౌత్ బైపాస్ రోడ్డు,ఒంగోలు
ఫిర్యాది:బోయిన హిమబిందు ఎ/శీ బాబూరావు(36సం), కమ్మినేనివారిపాలెం గ్రామం , బల్లికురవ మండలం,బాపట్ల జిల్లా.
రికవరీ: మొత్తం:120 గ్రాములు సుమారు వాటి విలువ 9 లక్షలు.
నిందితుల వివరాలు: 1) ఫిరోజ్ వా/శీ సాబీర్ (35 సం), కంజర్ ఉకాల్డ్ గ్రామం, మనవర్ తాలూకా, దార్ జిల్లా, మధ్యప్రదేశ్.
2) హైదర్ వా/శీ వయసు 42 సంవత్సరాలు. కులం : ముల్తాన్ ముస్లిం కంజర్ ,పగరపట్ట గ్రామం, ధర్మపురి తాలూకా, దార్ జిల్లా ,మధ్యప్రదేశ్.
కేసు వివరాలు:బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న దంపతులు తమ స్వగ్రామమైన కమ్మినేని వారి పాలెం గ్రామానికి సెలవుల నిమిత్తం వచ్చినారు. దినం 02.09.2025 రాత్రి సుమారు 8:30 గంటలకు వారు వాణ07 దీూ 3244 నంబరు గల బస్సులో బెంగళూరుకు బయలుదేరినారు.

ప్రయాణ మధ్యలో రాత్రి సమయంలో బస్సు ఒంగోలు సౌత్ బైపాస్ వద్ద ఉన్న వశిష్ట ఫ్యామిలీ రెస్టారెంట్ వద్ద భోజనం కొరకు ఆపగా, ఫిర్యాది మరియు ఆమె భర్త భోజనం చేయుటకు బస్సు నుండి క్రిందకు దిగినారు. భోజనం అనంతరం సుమారు 15 నిమిషాల తరువాత వారు తిరిగి బస్సు ఎక్కి తేదీ: 03.09.2025 ఉదయం సుమారు 9:00 గంటలకు వారు బెంగళూరు చేరుకున్నారు. అనంతరం ఇంటికి వెళ్లి నగలను బీరువాలో పెట్టుటకు నగల బ్యాగ్‌ను తెరిచి చూడగా అందులో ఉన్న సుమారు 120 గ్రాముల బంగారం కనిపించలేదు. వారు బస్సులో మరియు తమ సామాన్లలో వెతికినప్పటికీ ఆ నగలు కనిపించకపోవడంతో, ప్రయాణ సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బంగారం దొంగతనం చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినారు.
ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., ఆదేశాల మేరకు ఒంగోలు టౌన్ డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు గారి పర్యవేక్షణలో ఒంగోలు తాలూకా సీఐ టీ.విజయ్ కృష్ణ మరియు వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అన్ని కోణాలలో దర్యాప్తు చేసి కంప్లైంట్ ప్రయాణిస్తున్న బస్సులు సీసీ కెమెరాలు ఉన్నందున , సిసి ఫుటేజ్ సేకరించి ముద్దాయిలను ఆచూకీ కనుగొనడం జరిగింది. మధ్యప్రదేశ్ ధార్ జిల్లాకు చెందిన వారి వద్ద సొమ్ము రికవరీ చేసి, వారికి నోటీసులు అందచేసినారు. రికవరీ చేసిన బంగారు ఆభరణాలను ఫిర్యాదుకు జిల్లా ఎస్పీ , సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేసినారు.
జిల్లా ఎస్పీ , బస్సులో ప్రయాణం చేసే సమయంలో తమ విలువైన ఆభరణాలు మరియు నగదు విషయంలో ప్రయాణికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి ట్రావెల్ బస్సులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ దొంగతనం కేసులో ప్రతిభ కనపరిచిన ఒంగోలు టౌన్ డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ టీ.విజయ్ కృష్ణ, ఎస్ఐ యల్. రామకృష్ణ. హెడ్ కానిస్టేబుల్స్ వాఖ అన్వార్ భాష,కె.రామకృష్ణ, ఆర్ రాంబాబులను జిల్లా ఎస్పీ , ప్రత్యేకంగా అభినందించారు....

# సజావుగా పదో తరగతి పరీక్షలు..

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా, మార్చి 16(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** జిల్లాలో పదో తరగతి తొలిరోజు పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. విద్యార్థులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసిన ఏర్పాట్లు ఆహ్లాదకర వాతావరణంలో పరీక్ష రాసేందుకు దోహదం చేశాయి. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గవర్నర్‌పేట సీవీఆర్ మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ పరీక్షా కేంద్రాన్ని డీఈవో ఎల్.చంద్రకళతో కలిసి తనిఖీ చేశారు. సీటింగ్ అరేంజ్‌మెంట్, తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, వైద్య శిబిరం వంటి సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ మొత్తం 27,360 మంది విద్యార్థులకు 149 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యార్థులు సజావుగా పరీక్షలు రాసేందుకు సౌకర్యాలు కల్పించామన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు హాల్ టిక్కెట్ చూపించి ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందేలా చూస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అమలుచేసిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా ఈసారి పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.
డీఈవో ఎల్.చంద్రకళ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని చెప్పారు. పరీక్షలు సజావుగా జరిగేలా కేంద్రాల వద్ద ప్రత్యేక పర్యవేక్షణతో పాటు అవసరమైన భద్రతా ఏర్పాట్లు కూడా చేసినట్లు డీఈవో చంద్రకళ వెల్లడించారు.

# రిపోర్టర్ దాడి వల్ల దర్గా గ్రామంలో ఉద్రిక్తత... మహిళ ఆస్పత్రిలో చికిత్స

**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....**కంభం మండలంలోని దర్గా గ్రామంలో ఆదివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామానికి చెందిన మన్నేపల్లి ప్రసాద్ (వార్డెన్) కుటుంబంపై అదే గ్రామానికి చెందిన పాపిశెట్టి వీరయ్య అనే వ్యక్తి దాడికి పాల్పడ్డాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.
గ్రామంలో ఒక ఇంటి నిర్మాణ పనులు జరుగుతున్న సందర్భంగా ఆ ఇంటికి సంబంధించిన ఇసుకను రహదారి మధ్యలో పోసి వాహనాలు, ప్రజలు వెళ్లడానికి ఇబ్బంది కలిగేలా ఉంచినట్లు తెలుస్తోంది. ఈ విషయం గమనించిన మన్నేపల్లి ప్రసాద్, "రోడ్డుపై ఇసుక అవసరం లేకుండా ఉంచడం వల్ల ప్రజలకు ఇబ్బంది అవుతోంది, కొంచెం పక్కకు జరపండి" అని సూచించినట్లు సమాచారం.
అయితే ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన పాపిశెట్టి వీరయ్య, ప్రసాద్ ఇంట్లో పురుషులు లేని సమయంలో మద్యం సేవించి వచ్చి ఇంట్లో ఉన్న మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించినట్లు గ్రామస్తులు తెలిపారు.
మహిళలపై అసభ్య పదజాలంతో దూషిస్తూ బూతులు మాట్లాడినట్లు ఆరోపణలు ఉన్నాయి.
ఈ ఘటనలో ఇంటి ప్రహరీ గోడపై ఉన్న డిష్ వైర్‌ను కూడా తెంచి పడేసినట్లు సమాచారం. "ఇలా ఎందుకు చేస్తున్నారు?" అని ప్రశ్నించగా, "నన్నెవరూ ఏమీ చేయలేరు, ఎవరికైనా చెప్పుకోండి" అంటూ బెదిరించినట్లు బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.
అంతేకాకుండా మన్నేపల్లి ప్రసాద్ భార్యతో తీవ్ర వాగ్వాదానికి దిగిన వీరయ్య, ఆమెపై చేయి చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనలో ఆమె స్పృహ తప్పి పడిపోయి, ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.
ఇదిలా ఉండగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళను చూడడానికి వెళు న్న మన్నేపల్లి కుటుంబానికి చెందిన యువకులను కూడా మధ్య దారిలో అడ్డగించినట్లు తెలుస్తోంది.
పాపిశెట్టి వీరయ్యతో పాటు నారాయణ అనే వ్యక్తి కలిసి వారి బండిని గుద్దేసి, ఒకరి మెడలో ఉన్న టవల్‌ను లాగుతూ "నిన్ను చంపుతాను, నన్నెవరూ ఏమీ చేయలేరు" అంటూ బెదిరించినట్లు బాధితులు తెలిపారు.



అంతేకాకుండా చొక్కా పట్టుకుని టవల్‌తో ఉరివేయడానికి ప్రయత్నించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి.
ఈ ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గ్రామంలో ఈ ఘటనతో ఉద్రిక్తత నెలకొనగా, పోలీసులు పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు......


# బిపేకాట స్థావరంపై దాడి- 14 మంది అరెస్ట్.

నగదు,వాహనాలు స్వాధీనం.
ఎస్పీ ఆదేశాలతో అప్రమత్తమవుతున్న పల్నాడు జిల్లా పోలీసులు.



**క్రైమ్ కౌంటర్ :** నరసరావుపేట (రూరల్) పల్నాడు జిల్లా ఎస్పీ.బి. కృష్ణారావు ఆదేశాలతో సోమవారం నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రావిపాడు పంచాయితీ సాయి డిఫెన్స్ అకాడమీ ఎదురు రోడ్డులోని ఒక ఇంటిలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో నరసరావుపేట రూరల్ ఎస్ఐ.కిషోర్,ఎస్ఐ.శ్రీకాంత్ తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు.
పేకాట ఆడుచున్న 14 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 37,000/- నగదు,7 మోటార్ సైకిళ్లు,11 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.
నరసరావు పేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎస్పీ ఆదేశాల మేరకు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నరసరావుపేట రూరల్ ఎస్ఐ లు కిషోర్, శ్రీకాంత్ లు హెచ్చరించారు.గత కొద్ది రోజుల క్రితం పట్టణంలోని శ్రీరామ్ పురంలో పేకాట ఆడుతున్న స్థావరంపై ఒకటవ పట్టణ పోలీసులు దాడి చేసిన విషయం విధితమే.జిల్లా పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఎప్పటికప్పుడు తమ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ తక్షణమే చర్యలు తీసుకుంటూ విధి నిర్వహణలో ముందుంటూ సామాన్య ప్రజలకు పోలీసులు ఉన్నారనే ధైర్యాన్నిస్తూ నేరాలను కట్టడి చేస్తున్న పల్నాడు జిల్లా ఎస్పీ.బి. కృష్ణారావును మరియు ఎస్పీ ఆదేశాల మేరకు తక్షణమే స్పందిస్తూ విధులు నిర్వహిస్తున్న పల్నాడు పోలీసులను జిల్లా ప్రజలు అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని, జిల్లా ప్రధాన పోలీస్ కార్యాలయం నుండి స్పెషల్ టీంలు దాడులు నిర్వహిస్తాయని ఎస్పీ హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ప్రజలు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారం తెలిసినా పోలీసు వారికి ధైర్యంగా సమాచారం అందించాలని అన్నారు.





**క్రైమ్ కౌంటర్ న్యూస్...ఉమ్మడి ప్రకాశం జిల్లా...** ఈరోజు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి. శ్రీనివాసులుగారిని కలిసిఉమ్మడి ప్రకాశం జిల్లాలో దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టుల నోటిఫికేషన్ లో దరఖాస్తులు మరియు పోస్టుల భర్తీ ఆన్లైన్ విధానంలో (ఆఫ్ లైన్ లో కాకుండా) విడుదల చేయాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు ముల్లా. మదర్ వలి..
వివరాలలోకి వెళితే...
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు సంవత్సరాల తర్వాత అర్హులైన దివ్యాంగుల కోసం తేదీ.14/11/2025 న +ూ. ఎం. చీూ. 15 విడుదల చేసి తేదీ.31/03/2026 లోపు నోటిఫికేషన్ విడుదల చేయమని, ,ఆదేశాలు ఇచ్చింది అయితే కొద్ది రోజులలో నోటిఫికేషన్ విడుదల చేయటానికి జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు ఆఫ్ లైన్ విధానంలో భర్తీ చేయడం వలన పలు అక్రమాలు చోటుచేసుకున్నాయి అర్హులైన దివ్యాంగుల కీలక పత్రాలను తీసివేసి అనర్హులకు ఉద్యోగాలు వచ్చే విధంగా దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలోని కీలక అధికారి విధులు నిర్వహించారని పలు దివ్యాంగ సంఘాలు తీవ్ర ఆరోపణలు చేశారు. ఇప్పుడు ,కూడా అదే విధానాన్ని అవలంబిస్తున్నారని జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు ఆందోళన చెందుతున్నారు. జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ,ప్రకారం అర్హులైన దివ్యాంగులకు అన్యాయం జరగకుండా నోటిఫికేషన్ ఆన్లైన్ విధానంలో తీసుకుని వచ్చి ఆన్లైన్లోనే ఉద్యోగాల భర్తీని చేపట్టాలని జిల్లాలోని దివ్యాంగులు కోరుకుంటున్నారు. పై విషయాలకు సంబంధించిన కాపీలను కూడా అందించటం జరిగింది. రంగస్వామి, వీ. కృష్ణ,వా.ఐ. సుభాని, రాంబాబు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు...

క్రైం కౌంటర్ క్రిష్ణా

# అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు , జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., .






**క్రైమ్ కౌంటర్ న్యూస్...ప్రకాశం జిల్లా...** ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలను అర్పించిన భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు , 125వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., మరియు పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ , మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు గారు నెల్లూరు జిల్లాలోని పడమటపల్లిలో గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారని తెలిపారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుండి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు కఠోర సంకల్పంతో 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తన ప్రాణాలను అర్పించారని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకై అహింసాయుత సత్యాగ్రహం ద్వారా ఆత్మబలిదానం చేసి, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం అవతరణకు మాత్రమే కాకుండా భారతదేశంలో భాషాప్రాయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కూడా కారణభూతుడయ్యారని తెలిపారు.

గాంధీ మార్గంలో నడుచుకుంటూ అనేక ఉద్యమాలలో ప్రముఖ పాత్ర వహించారని, సత్యం మరియు అహింస అనే ఉన్నత ఆశయాలతో హరిజనుల ఉద్ధరణకు కృషి చేశారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుకు వెళ్లారన్నారు. ఆయన జీవితం నేటి తరానికి మార్గదర్శకంగా నిలిచి భవ్యమైన, భావోన్నత భవిష్య నిర్మాణానికి ప్రేరణగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రం మరియు దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ , ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఒంగోలు రూరల్ సీఐ శేషగిరి రావు, కందుకూరు సీఐ అన్వర్ భాష, సంతమాగులూరు సీఐ కె.వెంకటరావు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు,ఆర్ఐ రమణారెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు..

## చంద్రబాబు వైఖరిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల విమర్శలు..





**ఏపీ,విజయవాడ,మార్చ్ 16(క్రైం కౌంటర్ డెస్క్):** పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం, సత్యనారాయణపురం 33వ డివిజన్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. స్థానిక కార్పొరేటర్ మూర్తి, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, రాము, కొల్లూరు రామకృష్ణ ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణత్యాగం

?ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. గాంధీజీ బాటలో నడిచి, ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని, బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన ఆయన చరిత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు. ?తెలుగు రాష్ట్రాల విభజన విషయంలో చంద్రబాబు అనుసరించిన 'రెండు కళ్ళ సిద్ధాంతాన్ని' నేతలు తీవ్రంగా విమర్శించారు. కేవలం అధికారం కోసం ఆయన రాష్ట్రాన్ని ముక్కలు చేయడానికి సిద్ధపడ్డారని ఆరోపించారు. వివక్ష:అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయాలని చూసిన చంద్రబాబు, పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకు మాత్రం సామాజిక వర్గాల నిధులను ఆశ్రయించడం ఆయన వివక్షకు నిదర్శనమని మండిపడ్డారు. ?నవంబర్ 1 ప్రాముఖ్యత: గత ఐదేళ్ల పాలనలో చంద్రబాబు ఎన్నడూ నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదని, ఇది అమరజీవి త్యాగాన్ని అవమానించడమేనని అన్నారు.?వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిబద్ధత రాజశేఖర్ రెడ్డి హయాంలోనే నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేసి గౌరవించుకున్నామని గుర్తు చేశారు. ప్రస్తుతం జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో కూడా ఆయన ఆశయాలకు అనుగుణంగా, తెలుగు జాతి కీర్తిని దశదిశలా చాటేలా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి స్టేట్ జనరల్ సెక్రెటరీ పేరం త్రివేణి రెడ్డి, కుక్కల రమేష్, శ్రీనివాస్, మైలవరపు రాము, కొల్లూరు రామకృష్ణ, భోగాది మురళి, కోలవెన్ను రమణ, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇవేమి గ్యాస్ కష్టాలు పద్మనాభా అంటున్న ప్రజలు

**కృష్ణాజిల్లా గుడివాడ::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::**:::ఇవేమి గ్యాస్ కష్టాలు పద్మనాభా అంటున్న ప్రజలు గుడివాడ చుట్టుప్రక్కల ప్రాంతాలకు కార్యాలయ పనిదినములలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఇండియన్ గ్యాస్ సరఫారా చేస్తూ పద్మనాభా ఎంటర్ప్రైజెస్ కార్యాలయం నుండి ప్రజలకు గ్యాస్ అందుబాటులో లేక ఆన్లైన్ లో గ్యాస్ నమోదు కాక,గూగుల్ పే,ఫోన్ పే,ద్వారా డబ్బులు చెల్లించే వీలు లేక గ్యాస్ ఏజన్సీ అన్ లైన్ బుకింగ్ విధానం ద్వారా గ్యాస్ వినియోగదారుడికి చరవాణి ద్వారా నమోదు కాకపోవుటచేత ఇబ్బంది పడుతూ,వేసవి కాలం ఎండలు మండుతూన్నా కూడా చుట్టు పక్కల ఉన్న గ్రామాల ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలుకు ఓర్చుకొని గ్యాస్ సిలెండర్ పుస్తకాలు తీసుకువచ్చి ప్రత్యామ్నాయ విధానం ద్వారా గ్యాస్ సిలిండర్ నమోదు చేసుకోవాలని కోరుతున్న ప్రజలకు,గ్యాస్ ఏజమాన్యం మొండి చేయ చూపుతున్నదున అసహనాన్ని వ్యక్తపరుస్తున్న ప్రజలు, ఒకవేళ మీకు చరవాణి ద్వారా గాని,గూగుల్,ఫోన్ పే ల ద్వారా ఆన్లైన్ లో నమోదైన యెడల షుమారు 5 రోజుల తరువాత కార్యాలయం నకు ఫోన్ ద్వారా గాని,స్వయం గా కార్యాలయం నకు వచ్చి వివరాలు తెలుసుకొని గ్యాస్ ని పొందవలేనని ఫద్మనాభ ఎంటర్ప్రైజెస్ గ్యాస్ ఎజన్సీ కార్యాలయం సిబ్బంది, యాజమాన్యం చెప్పటంతో,వంట చేసుకొనేందుకు గ్యాస్ లేక,వివిధ తరగతులు చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు వంట చేసి పెట్టటానికి కూడా ఇబ్బందులు పడుతున్నామని, గ్యాస్ ఎజన్సీకి వచ్చే ప్రజలు పద్మనాభా ఏంట్రప్రైజెస్



కార్యాలయానికి వస్తూన్న మహిళలు,60 సంవత్సరాలు పై బడిన వారు, పురుషులు, వచ్చి అసహనానికి గురి అవుతూ ఏమి చేయలేక నిస్సహాయ స్థితిలో ప్రజలు తమ,తమ ఆవేదనను వ్యక్తపరుస్తూ,ఇప్పటికైనా ప్రత్యామ్నాయంగా గ్యాస్ బుక్కింగ్ నమోదు చేయాలని కోరుతూ,ఇవేమి గ్యాస్ కష్టాలు పద్మనాభా అంటూ,ఈ గ్యాస్ కష్టాలు తొలిగేది ఎప్పుడో,మా గ్యాస్ కష్టాలు తీరేది ఎన్నడో అంటూ ఆవేదనన్ని వ్యక్త పరుస్తూ, వేనుదిరుగుతున్నారు

# తప్పు చేస్తే శిక్ష తప్పదు

– గుంటూరు కలెక్టర్ తమీమ్ అన్సారియా

తహసిల్దార్, ఆర్ఐ ఇద్దరు వీఆర్వోలను సస్పెండ్ చేసిన కలెక్టర్



**క్రైమ్ కౌంటర్ న్యూస్...గుంటూరు జిల్లా...** తాడికొండ తహసిల్దార్, ఆర్ఐ ఇద్దరు వీఆర్వోలను సస్పెండ్ చేస్తూ గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఉత్తర్వులు జారీ చేశారు. భూమి మ్యుటేషన్ వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా, లోపబోయిష్టంగా వ్యవహరించడం పట్ల విచారణ చేపట్టి వారిని దోషులుగా నిర్ధారించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ అయిన వారిలో తహసిల్దార్ పి.మెహర్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎన్.హనుమంతరావు, తాడికొండ – 3 స్వర్ణ గ్రామం గ్రామ రెవెన్యూ అధికారి టి.బ్రహ్మయ్య, తాడికొండ – 4 స్వర్ణ గ్రామం గ్రామ రెవెన్యూ అధికారి జి.రాంబాబు ఉన్నారు. వీరిని సస్పెండ్ చేయడం ద్వారా ఇలాంటి తప్పులు చేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్వయంగా హెచ్చరించినట్లు అయింది....

# హైకోర్టు ఉత్తర్వులను సరైన స్ఫూర్తితో అమలు చేశారా.. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ధర్మాసనం

గ్రూప్ –1 ప్రధాన పరీక్షల్లో ఉద్యోగాలకు ఎంపికైన వారిని ఫోకల్ నుంచి నాన్ ఫోకల్ పోస్టులకు మార్చాలని తాము ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. హైకోర్టు ఉత్తర్వులు సరైన స్ఫూర్తితో అమలు చేశారా లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఆర్డీఓలు, డీఎస్పీలుగా పనిచేస్తున్న వారిని బదిలీ చేయాలని ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ, డీజీపీ మౌఖిక ఆదేశాలకు అనుగుణంగా డీఎస్పీలు పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారని వచ్చిన కథనాల గురించి ప్రశ్నించింది పత్రికా కథనంలో ఉన్న వివరాలు నిజమేనా అని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ప్రశ్నించింది. ఉద్యోగులను నాన్ ఫోకల్ పోస్టులకు మార్చాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని ధర్మాసనం గుర్తు చేసింది. పత్రికా కథనం నిజమే అయితే హైకోర్టు, సుప్రీంకోర్టు ఉత్తర్వులను అగౌరవ పరిచేనట్లేనని వ్యాఖ్యానించింది. నివేదిక దాఖలు చేసేందుకు మరింత సమయం కోరుతూ సిట్ వేసిన పిటిషన్‌పై హైకోర్టు మండిపడింది. ఏ కారణాలతో సమయం కోరుతున్నారో చెప్పకుండా పొడిగింపు ఉత్తర్వులు ఎలా జారీ చేస్తామని ప్రశ్నించిందిదర్యాప్తులో సిట్ పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని, ఇది చాలా దురదృష్టకరమని హైకోర్టు వ్యాఖ్యానించింది హైకోర్టు ఆదేశాల మేరకు సీఎస్, సిట్ వ్యవహరించడం లేదని, ఈ నేపథ్యంలో సిట్ దర్యాప్తు సక్రమంగా సాగుతుందని ఎలా విశ్వసించగలమని హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. విచారణను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.






**ఏలూరు జిల్లా ముదినేపల్లి:::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::**తనదైన ముద్రతో ప్రజా సేవలో ముందుంటున్న ఆదిత్యుడు ముదినేపల్లి మండలం వణుదుర్రు గ్రామ నివాసి నిరుపేద వ్యవసాయ కూలి పనులు చేస్తూ నివసిస్తూ కుటుంబ పోషణ చేసుకొంటూ జీవిస్తున్న చీమట శివ నాగరాజు నివసిస్తున్న పూరి గుడిసె అగ్నికి అహుతై,కుటుంబముతో నిలువ నీడని కొల్పోయి,కట్టు బట్టలతో వున్నారనే విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకొని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి తనయుడు ఆదిత్య చౌదరి తక్షణ సహాయం గా10,000రూపాయలని అందించి ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ కి తెలియచేసి ప్రభుత్వమ్ ద్వారా సహాయ,సహకారాలు అందేలా చర్యలు తీసుకునేలా ప్రయతిస్తానని భాదిత కుటుంబానికి ధైర్యాన్నిచారు ఈ కార్యక్రమం లో గన్నమనేని శివ,వీరమల్లు చంటి,గుడవల్లి బాలాజీ,వీరమల్లు నాగముని,బొల్లా మోహన్,రాజులపాటి శ్రీను మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# క్రైం కౌంటర్ సినిమా

మంగళవారం 17 మార్చి 2026




## ఆ హీరోతో 150సినిమాల్లో నటించా..

విలక్షణ నటుడిగా తెలుగులో సినిమాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు నటుడు గిరిబాబు 45 ఏళ్లకు పైగా సినీ పరిశ్రమలో కొనసాగుతూ, నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఆయన తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎలాంటి వివాదాలకూ తావివ్వకుండా, అందరితో స్నేహపూర్వకంగా మెలుగుతూ అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్నారు. ఇది పుట్టుకతోనే వచ్చిన లక్షణమని, చిన్నప్పటి నుంచి తాను చదువులో, ఆటల్లో ముందుంటూ, నాయకత్వ లక్షణాలతో పాటు స్నేహపూర్వక స్వభావాన్ని కలిగి ఉన్నానని గిరిబాబు గతంలో ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. చిత్ర పరిశ్రమ అనేది గుర్రాల పందెం వంటిదని, ప్రతి ఒక్కరూ ముందుకు దూసుకుపోవాలని చూస్తారని ఆయన అన్నారు. ఈ క్రమంలో చిన్న చిన్న డిస్ప్యూట్స్ రావడం సహజమని, వాటిని పెద్ద విషయాలుగా మార్చకుండా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడమే తన విధానమని చెప్పుకొచ్చారు గిరిబాబు. ఈ పద్ధతి వల్లే తనకు సినీ పరిశ్రమలో దర్శకులు, నిర్మాతలు, సహ–నటులతో సహా అనేకమంది స్నేహితులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. నటులు మురళీ మోహన్, మోహన్ బాబు, గుమ్మడి, సత్యనారాయణ, రంగనాథ్, శరత్ బాబు వంటి వారితో తన ఆత్మీయ స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. ఎన్.టి.రామారావుతో తనకున్న ఒక ప్రత్యేక సంఘటనను గిరిబాబు వివరించారు. ఆయన నిర్మాతగా తీసిన మొదటి చిత్రం దేవతలారా దీవించండి విజయం సాధించిన తర్వాత జానపద చిత్రాల పట్ల తనకున్న ఆసక్తితో "సింహగర్జన" కథను రాసుకున్నానని చెప్పారు. అదే సమయంలో ఎన్.టి.రామారావు "సింహబలుడు" చిత్రాన్ని చేస్తున్నారు. ఈ రెండు చిత్రాల కథలు, పేర్లు ఒకే విధంగా ఉన్నాయని, రామారావుకు వ్యతిరేకంగా కృష్ణను హీరోగా పెట్టి గిరిబాబు సినిమా తీస్తున్నారని కొందరు తప్పుడు మాటలు చెప్పారని గిరిబాబు తెలిపారు. దీనితో రామారావుకు కోపం వచ్చిందని తెలిసి, గిరిబాబు స్వయంగా ఆయన్ని కలిసి వివరణ ఇచ్చారట. రామారావు, కాంతారావులను ఆదర్శంగా తీసుకుని సినీ రంగంలోకి వచ్చామని, ఆయనపై పోటీకి దిగే ఉద్దేశం లేదని చెప్పి, తన సినిమా కథ సారాంశాన్ని వివరించారట. దీనితో రామారావు కూల్ అయ్యి, ఆశీర్వదించి పంపారని గిరిబాబు తెలిపారు.

అదేవిధంగా సూపర్ స్టార్ కృష్ణతో తనకున్న అనుబంధం గురించి మాట్లాడుతూ.. ఆయనతో 150కి పైగా చిత్రాలలో నటించానని గిరిబాబు చెప్పారు. కృష్ణ అజాతశత్రువని, చాలా ఉదాత్తమైన వ్యక్తి అని కొనియాడారు. రామారావు, కృష్ణ మధ్య వివాదాలు ఉన్నప్పటికీ, కృష్ణ వాటిని ఎప్పుడూ పట్టించుకోలేదని, ఎన్టీఆర్ ను ఎప్పుడూ పెద్దాయన అంటాడని అంతే తప్ప ఎవరినీ విమర్శించడని ఆయన తెలిపారు. తాను నటిస్తున్న చిత్రాల నిర్మాతలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు రెమ్యూనరేషన్ విషయంలో సర్దుకుపోయి, తర్వాతి చిత్రం చూసుకుందాంలే అని చెప్పే నిస్వార్థ స్వభావం కృష్ణదని గిరిబాబు వెల్లడించారు. రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టినప్పుడు మురళీ మోహన్‌తో కలిసి గంటలపాటు పార్టీలో చేరామని అడిగారని తెలిపారు గిరిబాబు. కృష్ణ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ తమ వ్యక్తిగత బంధాలకు రాజకీయాలు అడ్డురాలేదని గిరిబాబు స్పష్టం చేశారు.





## వెన్నునొప్పితో బాధపడుతున్నారా?

వెన్నునొప్పి మరియు కండరాల ఒత్తిడిని తగ్గించడానికి 'సాల్ట్ వాటర్ బాత్' (ఉప్పు నీటి స్నానం) అద్భుతంగా పనిచేస్తుంది. అయితే, ఇక్కడ మనం వాడాల్సింది సాధారణ వంట ఉప్పు కాదు, 'ఎప్సమ్ సాల్ట్'. అయితే, మన ఇంట్లోనే లభించే ఒక ప్రత్యేకమైన ఉప్పుతో స్నానం చేయడం వల్ల వెన్నునొప్పికి శాశ్వత పరిష్కారం దొరుకుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆ ఉప్పు ఏది? అది ఎలా పనిచేస్తుందో వివరంగా తెలుసుకుందాం.

ఎలా పనిచేస్తుంది?

ఎప్సమ్ సాల్ట్ అనేది మెగ్నీషియం సల్ఫేట్‌తో తయారవుతుంది. దీనిని గోరువెచ్చని నీటిలో కలిపినప్పుడు, అది నీటిలో కరిగిపోతుంది. స్నానం చేస్తున్నప్పుడు మన చర్మం ద్వారా మెగ్నీషియం శరీరంలోకి శోషించబడుతుంది. ఇది కండరాల వాపును తగ్గించడమే కాకుండా, బిగుసుకుపోయిన కండరాలను సడలిస్తుంది. వేడి నీటి స్నానం వల్ల శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. దీనివల్ల దెబ్బతిన్న కణజాలం త్వరగా కోలుకుంటుంది. నీటిలో ఉన్నప్పుడు శరీరంపై గురుత్వాకర్షణ ప్రభావం తగ్గుతుంది. ఇది వెన్నెముక మరియు కీళ్లపై ఒత్తిడిని తగ్గించి హాయిని ఇస్తుంది.

ఉప్పు నీటి స్నానం ఎలా చేయాలి?

వెన్నునొప్పికి చికిత్సగా ఎప్సమ్ సాల్ట్ బాత్ తీసుకోవడానికి ఈ పద్ధతిని పాటించండి. ఒక బాత్‌టబ్‌ను గోరువెచ్చని నీటితో నింపండి. అందులో రెండు కప్పుల ఎప్సమ్ సాల్ట్ వేసి బాగా కలపండి. కనీసం 15 నుండి 20 నిమిషాల పాటు ఆ నీటిలో కూర్చోవాలి. ముఖ్యంగా వెన్ను భాగం నీటిలో పూర్తిగా మునిగేలా చూసుకోవాలి. ఈ పద్ధతి వల్ల వెన్నునొప్పి నుండి తాత్కాలికంగా ఉపశమనం లభిస్తుంది. అయితే, శరీరంలోని విషతుల్యాలను ఇది తొలగిస్తుందనే వాదనకు తగిన శాస్త్రీయ ఆధారాలు లేవని డాక్టర్ అఖిలేష్ యాదవ్ స్పష్టం చేశారు. ఏదైనా తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఈ పద్ధతిని పాటించే ముందు తప్పనిసరిగా తమ వైద్యుని సంప్రదించాలి. ఒత్తిడి మరియు కండరాల నొప్పుల నుండి సహజంగా బయటపడాలనుకునే వారికి ఎప్సమ్ సాల్ట్ బాత్ ఒక గొప్ప వరం. ఖరీదైన చికిత్సలు అవసరం లేకుండానే, వారానికి రెండు సార్లు ఈ స్నానం చేయడం వల్ల మీ వెన్ను ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.



## కొత్తిమీరే కదా అని తీసిపారేస్తున్నారా.

మనం ప్రతిరోజూ వంటల్లో రుచి కోసం, గార్నిషింగ్ కోసం కొత్తిమీరను ఉపయోగిస్తుంటాం. అయితే ఈ చిన్న ఆకుకూర కేవలం ఆహారానికి సువాసనను జోడించడమే కాకుండా శరీరానికి ఎంతో మేలు చేసే ఔషధ గుణాలను కలిగి ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కొత్తిమీరలో విటమిన్ ఏ, సి, కె తో పాటు శరీరానికి అవసరమైన ఖనిజాలు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా దీని గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉండటం వల్ల మైగ్రేన్లు, థైరాయిడ్, కొలెస్ట్రాల్ మరియు హార్మోన్ల అసమతుల్యత వంటి అనేక ఆరోగ్య సమస్యలకు ఇది దివ్యౌషధంగా పనిచేస్తుంది. డయాబెటిస్ లేదా రక్తంలో చక్కెర సమస్య ఉన్నవారికి కొత్తిమీర ఒక గొప్ప వరమనే చెప్పాలి. ఇందులో ఉండే సహజ ఎంజైమ్‌లు రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గించడంలో చురుకైన పాత్ర పోషిస్తాయి. ఇందులోని ఫైబర్ ఆహారం నెమ్మదిగా జీర్ణం అయ్యేలా చేసి, చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా నియంత్రిస్తుంది. దీని కోసం కొత్తిమీర ఆకులను రాత్రిపూట నీటిలో నానబెట్టి, ఉదయం ఆ నీటిని తాగడం వల్ల శరీరానికి అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. అంతేకాకుండా ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచి, ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తాయి.

జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో కూడా కొత్తిమీర కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణం, ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తుంది. శరీరం లోపల పిత్తం లేదా అసిడిటీ పెరిగినప్పుడు అది ముఖంపై మొటిమలు, మచ్చల రూపంలో కనిపిస్తుంది. కొత్తిమీర సహజంగా చలువ చేసే గుణం కలిగి ఉండటం వల్ల శరీరాన్ని లోపలి నుండి శుభ్రపరుస్తుంది. దీనివల్ల చర్మం కాంతివంతంగా మారడమే కాకుండా మొటిమలు కూడా తగ్గుతాయి. అలాగే ఇందులోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు జుట్టు కుదుళ్లను బలోపేతం చేసి జుట్టు రాలడాన్ని అరికడతాయి.

గుండె ఆరోగ్యానికి కూడా కొత్తిమీర ఎంతో మేలు చేస్తుంది. ఇది శరీరంలోని అదనపు సోడియంను బయటకు పంపడం ద్వారా రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది. క్రమం తప్పకుండా కొత్తిమీరను మితంగా తీసుకోవడం వల్ల గుండెపోటు ప్రమాదాన్ని కూడా తగ్గించవచ్చని కొన్ని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. రోజువారీ ఆహారంలో కొంత మొత్తంలో కొత్తిమీరను చేర్చుకోవడం ద్వారా కేవలం రుచిని మాత్రమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## కర్ణాటక ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానులకు ఎట్టకేలకు ఒక భారీ ఊరట లభించింది. ఐపీఎల్ 2026 సీజన్ కు సంబంధించి బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్ లు నిర్వహించుకోవడానికి కర్ణాటక ప్రభుత్వం అధికారికంగా అనుమతిని ఇచ్చింది. గత ఏడాది కొన్ని చేదు అనుభవాల వల్ల స్టేడియంలో మ్యాచ్ ల నిర్వహణపై సందిగ్ధత నెలకొన్నప్పటికీ, ఇప్పుడు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో బెంగళూరు అంతటా పండగ వాతావరణం నెలకొంది. మార్చి 28న ఈ మైదానంలోనే డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య తొలి పోరు జరగనుంది. కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సంతోష్ మీనన్ ఈ విషయాన్ని ధృవీకరించారు. స్టేడియంలో భద్రత, మౌలిక సదుపాయాల్లో మార్పులను పర్యవేక్షించడానికి నియమించిన నిపుణుల కమిటీ, స్టేడియాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసింది. మార్చి 13న స్టేడియంలో నిర్వహించిన మాక్ డ్రిల్, ఇతర భద్రతా చర్యల పట్ల కమిటీ సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగానే ప్రభుత్వం తాజాగా అనుమతులు మంజూరు చేసింది.

కర్ణాటక హోం మంత్రి డాక్టర్ జి. పరమేశ్వర అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో కేఎస్‌సీఏ ప్రతినిధులతో పాటు ఆర్సీబీ మేనేజ్‌మెంట్, భద్రతా నిపుణులు పాల్గొన్నారు. స్టేడియం లోపల, వెలుపల ప్రేక్షకుల నియంత్రణ, అత్యవసర మార్గాలు, కొత్త భద్రతా నిబంధనల అమలుపై సమగ్రంగా చర్చించారు. నిపుణుల కమిటీ ఇచ్చిన సిఫార్సుల మేరకు స్టేడియం ఇప్పుడు పూర్తి సురక్షితమని హోం మంత్రి ప్రకటించారు.

నిజానికి, గత సీజన్ (2025)లో ఆర్సీబీ తన మొట్టమొదటి ఐపీఎల్ టైటిల్ గెలిచిన తర్వాత బెంగళూరులో నిర్వహించిన విక్టరీ పరేడ్ లో తీవ్ర విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనతో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. దాని ప్రభావంతోనే 2026 టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లను కూడా బెంగళూరు నుంచి ఇతర నగరాలకు తరలించాల్సి వచ్చింది. అయితే, ఇప్పుడు లోటుపాట్లన్నీ సరిదిద్దడంతో మళ్ళీ ఐపీఎల్ హంగామాకు చిన్నస్వామి స్టేడియం ముస్తాబైంది.




## బ్యాటర్లు క్రీజు దాటితే అంతే సంగతులు.

ఐపీఎల్ అంటే కేవలం భారీ సిక్సర్లు, పరుగుల వరద మాత్రమే కాదు.. మైదానంలో వికెట్ల వెనుక జరిగే మాయాజాలం కూడా. ఒక అద్భుతమైన క్యాచ్ లేదా సెకనులో వందో వంతు కాలంలో చేసే స్టంపింగ్ మ్యాచ్ ఫలితాన్నే మార్చేస్తుంది. ఐపీఎల్ చరిత్రలో వికెట్ కీపర్‌గా అత్యధిక మంది బ్యాటర్లను పెవిలియన్‌కు పంపిన ఘనత మన టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీకే దక్కుతుంది. 2008 నుంచి 2025 వరకు జరిగిన ఐపీఎల్ ప్రయాణంలో ధోనీ మొత్తం 278 మ్యాచ్‌లు ఆడి, 201 మందిని అవుట్ చేశాడు. ఇందులో 154 క్యాచ్‌లు, 47 స్టంపింగ్స్ ఉన్నాయి. ధోనీ వేగానికి, పదునైన వ్యూహాలకు క్రికెట్ ప్రపంచం ఎప్పుడూ ఫిదా అవుతూనే ఉంటుంది.

దినేష్ కార్తీక్

ఈ జాబితాలో రెండో స్థానంలో అనుభవజ్ఞుడైన దినేష్ కార్తీక్ నిలిచారు. సుదీర్ఘ కాలం పాటు వివిధ జట్ల తరఫున ఆడిన కార్తీక్, తన కీపింగ్ నైపుణ్యంతో అందరినీ ఆకట్టుకున్నారు. ఆయన మొత్తం 257 మ్యాచ్‌ల్లో 174 డిస్మిసల్స్ సాధించారు. ఇందులో 137 క్యాచ్‌లు, 37 స్టంపింగ్స్ ఉన్నాయి. అత్యధిక మ్యాచ్‌లు ఆడిన సీనియర్ ప్లేయర్లలో ఒకరిగా కార్తీక్ వికెట్ల వెనుక తనదైన ముద్ర వేశారు.

వృద్ధిమాన్ సాహా

మూడో స్థానంలో 'సూపర్‌మ్యాన్' అని పిలవబడే వృద్ధిమాన్ సాహా నిలిచారు. టెక్నికల్‌గా అత్యంత పటిష్టమైన వికెట్ కీపర్‌గా పేరు తెచ్చుకున్న సాహా, కష్టమైన క్యాచ్‌లను కూడా ఎంతో సులభంగా పట్టేయడంలో దిట్ట. ఆయన ఐపీఎల్ కెరీర్‌లో మొత్తం 113 మంది బ్యాటర్లను అవుట్ చేశారు. ఇందులో 87 క్యాచ్‌లు ఉండగా, 26 స్టంపింగ్స్ ఉన్నాయి. వికెట్ల వెనుక ఆయన ఇచ్చే భరోసా జట్టుకు ఎప్పుడూ పెద్ద బలంగా మారుతుంది.

రిషబ్ పంత్

యువ సెన్సేషన్ రిషబ్ పంత్ ఈ జాబితాలో నాలుగో స్థానంలో కొనసాగుతున్నారు. కేవలం 125 మ్యాచ్‌ల్లోనే 101 డిస్మిసల్స్ సాధించి పంత్ అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇందులో 77 క్యాచ్‌లు, 24 స్టంపింగ్స్ ఉన్నాయి. ఇతర కీపర్లతో పోలిస్తే, ప్రతి ఇన్నింగ్స్‌లో సగటు డిస్మిసల్స్ పరంగా పంత్ చాలా మెరుగ్గా ఉన్నారు. ధోనీ తర్వాత వికెట్ల వెనుక అంతటి దూకుడును ప్రదర్శించే కీపర్‌గా పంత్ గుర్తింపు పొందారు.

రాబిన్ ఉతప్ప

ఇక ఐదో స్థానంలో రాబిన్ ఉతప్ప తన ప్రతిభను చాటుకున్నారు. బ్యాటర్‌గానే కాకుండా పార్ట్–టైమ్, ఫుల్–టైమ్ కీపర్‌గా కూడా ఉతప్ప అద్భుతమైన విన్యాసాలు చేశారు. ఆయన ఐపీఎల్ చరిత్రలో మొత్తం 90 మందిని అవుట్ చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఇందులో 58 క్యాచ్‌లు, 32 స్టంపింగ్స్ ఉన్నాయి. స్టంప్స్ వెనుక ఉతప్ప చూపించే చురుకుదనం బ్యాటర్లను ఎప్పుడూ భయపెడుతూనే ఉంటుంది.




Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 . email:kvp6858@gmail.com, website :www.crimecounter.In